వనం..మనం.. మనఊరి కోసం
RNI/APTEL/26/A3829
ప్రభ మనం
TELUGU DAILY తెలుగు డైలీ
Gmail: prabhamanam@gmail.com

విలేకరులు కావలెను.
WANTED... WANTED...
ఆంధ్ర, తెలంగాణ నుండి వెలువడుతున్న తెలుగు జాతీయ దినపత్రిక ప్రభ మనం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జీలు, సీసీ ఇంచార్జీలు మరియు మండల విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్: వి. లింగమూర్తి
9000367833, 8074937223

కర్నూలు : ఎడిటర్ - వడ్డే లింగమూర్తి | సంపుటి : 1 సంచిక : 45 | పేజీలు : 4 వెల రూ./-4 | email: prabhamanam@gmail.com | శుక్రవారం 03-07-2026

# 37 ఏళ్ల తర్వాత కొత్త ఎయిర్ ఫోర్స్ వన్

తొలిసారి ప్రయాణించిన ట్రంప్

- నార్త్ డకోటాలో థియోడర్ రూజ్‌వెల్ట్ లైబ్రరీ ప్రారంభోత్సవంలో ట్రంప్
- లైబ్రరీకి $750,000 ఫెడరల్ గ్రాంటు ప్రకటించిన ట్రంప్
- వైట్‌హౌస్ నుంచి రూజ్‌వెల్ట్ మెడల్ ఆఫ్ ఆనర్ లైబ్రరీకి తరలింపు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సుమారు 37 ఏళ్ల తర్వాత ఆధునికీకరించిన నూతన 'ఎయిర్ ఫోర్స్ వన్' విమానంలో తొలిసారిగా ప్రయాణించారు. నార్త్ డకోటాలో ఏర్పాటు చేసిన థియోడర్ రూజ్‌వెల్ట్ ప్రెసిడెన్షియల్ లైబ్రరీ - మిగతా 2 లో

# తండ్రి అంత్యక్రియలకు మొజ్తబా ఖమేనీ దూరం.. కారణమిదే!

- తండ్రి అలీ ఖమేనీ అంత్యక్రియలకు దూరంగా ఉండనున్న ఇరాన్ కొత్త అధినేత మొజ్తబా
- తీవ్ర భద్రతా ముప్పు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార ప్రతినిధి వెల్లడి
- మొజ్తబా బయటకు రావాలనుకుంటున్నా భద్రతా దళాలు అనుమతించడం లేదని వ్యాఖ్య



ఇరాన్ నూతన సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ, తన తండ్రి దివంగత అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరుకాకపోవచ్చని తెలుస్తోంది. తీవ్రమైన భద్రతా ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో, ఆయన బహిరంగ కార్యక్రమాల్లో - మిగతా 2 లో

# 'తల్లికి వందనం' రెండో విడత తేదీలు ఖరారు



- ★ జులై 16 నుంచి 18 మధ్య తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్న మంత్రి లోకేశ్
- ★ 150 రోజుల్లో 16,000 టీచర్, 6,000 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేశామని వెల్లడి
- ★ ఈ ఏడాది మరో 10,000 పోస్టులతో మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న లోకేశ్
- ★ ప్రభుత్వ విజయాలపై జులై 15 నుంచి ఇంటింటి ప్రచారం చేయాలని పిలుపు

'తల్లికి వందనం' పథకం రెండో విడత నిధులను జులై 16 నుంచి 18వ తేదీల మధ్య - మిగతా 2 లో

# ఆధారాలు లేని ఆరోపణలు సహించం

సోషల్ మీడియా దుర్వినియోగంపై పవన్ హెచ్చరిక!



- వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేయొద్దని పవన్ హెచ్చరిక
- ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు సహించబోమని స్పష్టం
- సైబర్ వేధింపుల బాధితుల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు
- ఆధారాలతో ఫిర్యాదు చేస్తే బీఎన్ఎస్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు

సోషల్ మీడియా దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక - మిగతా 2 లో

# పవన్ సారథ్యంలో గ్రామాల రూపురేఖలు మారుస్తాం

- ఏపీలోని రైల్వే కోడూరు నుంచి దేశవ్యాప్తంగా వీబీ జీ రామ్ జీ పథకం ప్రారంభం
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో రూ.11,000 కోట్లతో గ్రామీణ అభివృద్ధి
- రాష్ట్రంలో విధ్వంసమైన వ్యవస్థలను రెండేళ్లలోనే గాడిన పెట్టాం: సీఎం చంద్రబాబు
- పోలవరం, అమరావతి నిర్మాణాలు ఆగవు.. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యం అన్ స్టాపబుల్ అని వ్యాఖ్య
- రాయలసీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని హామీ



2లో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చేస్తామని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో సుమారు రూ.11,000 కోట్లకు పైగా నిధులతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం

# తమిళనాడులో గోవధపై హైకోర్టు నిషేధాన్ని సుప్రీంలో సవాల్ చేసిన విజయ్ ప్రభుత్వం

- హైకోర్టు తీర్పు 1958 జంతు సంరక్షణ చట్టానికి విరుద్ధంగా ఉందని ప్రభుత్వ వాదన
- ఈ తీర్పు మతస్వేచ్ఛను హరిస్తోందని ప్రతిపక్షాలు, ముస్లిం సంఘాల ఆందోళన
- బక్రీద్, హిందూ పండుగల్లో జంతుబలులపై ప్రభావం చూపుతున్న తీర్పు
- సుప్రీంను ఆశ్రయించడంలో జాప్యంపై టీవీకే ప్రభుత్వంపై విపక్షాల విమర్శలు



2లో

తమిళనాడులో గోవధపై మద్రాస్ హైకోర్టు విధించిన సంపూర్ణ నిషేధాన్ని సవాల్ చేస్తూ, నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు తీర్పు రాష్ట్రంలో అమలులో ఉన్న చట్టాలకు విరుద్ధంగా ఉందని, మతపరమైన ఆచారాలకు ఆటంకం కలిగిస్తోందని ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. ఈ వ్యవహారం ప్రస్తుతం తమిళనాట రాజకీయంగా

# మహారాష్ట్ర రాజకీయంలో పెను సంచలనం

కాంగ్రెస్‌లో విలీనం కానున్న శరద్ పవార్ పార్టీ.. తెరవెనుక చకచకా కదులుతున్న పావులు!

- కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్) విలీన చర్చలు
- మహారాష్ట్ర రాష్ట్రస్థాయి నేతల మధ్య అంతర్గత సమాలోచనలు
- ఢిల్లీ వేదికగా తుది నిర్ణయం తీసుకునే అవకాశం
- మహా వికాస్ అఘాడీ కూటమిలో పెరుగుతున్న విభేదాలు
- 1999 నాటి చారిత్రక చీలికకు ముగింపు పలికే దిశగా అడుగులు



మహారాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసే ఒక సంచలన పరిణామం తెరపైకి వచ్చింది. సీనియర్ నేత శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ - శరద్ పవార్ శ్రేణి) పార్టీని, కాంగ్రెస్‌లో విలీనం చేసే దిశగా ఇరు పార్టీల మహారాష్ట్ర రాష్ట్రస్థాయి విభాగాల మధ్య అత్యంత - మిగతా 2 లో

# భారత్-పాక్ మధ్య చర్చలు జరపండి

ఇరు దేశాల ప్రధానులకు 117 మంది ప్రముఖుల లేఖ

- భారత్-పాకిస్థాన్ మధ్య చర్చలు ప్రారంభించాలని ప్రముఖుల ఉమ్మడి లేఖ
- ఇరు దేశాల ప్రధానులు మోదీ, షెహబాజ్‌కు 117 మంది ప్రముఖుల విజ్ఞప్తి
- ఉగ్రవాదం వంటి అంశాలపైనా చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమని సూచన
- శాంతి, స్థిరత్వంతోనే ఆర్థిక శ్రేయస్సు సాధ్యమని వెల్లడి
- ప్రస్తుత ఉద్రిక్తతలు సాధారణ ప్రజల జీవితాలపై ప్రభావం చూపుతున్నాయని ఆందోళన



భారతదేశం, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించి, ఇరు దేశాల మధ్య చర్చల ప్రక్రియను పునఃప్రారంభించాలని కోరుతూ 117 మంది ప్రముఖులు ముందుకు వచ్చారు. భారత్, పాక్‌లకు చెందిన ఈ ప్రముఖులు ప్రధాని నరేంద్ర మోదీ, - మిగతా 2 లో

# సవాల్ చేసి వెనక్కి తగ్గారు

చర్చకు దమ్ముంటే అసెంబ్లీ పెట్టండి: కేటీఆర్



- చర్చకు సవాల్ చేసిన కాంగ్రెస్ నేతలే వెనక్కి తగ్గారని కేటీఆర్ విమర్శ
- హరీశ్‌రావు అరెస్టును ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- అప్పులు, గురుకులాల అంశంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్
- తన లెక్కలు తప్పని నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న మంత్రి జూపల్లి

రాష్ట్ర అప్పులు, గురుకులాల్లో అవినీతిపై చర్చకు తాము సిద్ధమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక - మిగతా 2 లో

# జెడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి దాకా

- ప్రజా జీవితంలో రేవంత్ రెడ్డి ఏ 20 ఏళ్లు
- జెడ్పీటీసీగా రాజకీయ జీవితం ప్రారంభించిన రేవంత్ రెడ్డి 20 ఏళ్లు పూర్తి చేసుకోనున్నారు
- జెడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి దాకా రెండు దశాబ్దాల రాజకీయ జీవితం సందర్భంగా రేవంత్ రెడ్డి మిడ్జిల్ పర్యటన చేయనున్నారు
- రేవంత్ రెడ్డి రెండు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఇదే.




2లో

తెలంగాణ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్‌రెడ్డి రాజకీయ జీవితం ప్రారంభించి రెండు దశాబ్దాలు పూర్తయ్యాయి. ఒక స్వతంత్ర అభ్యర్థిగా జీవితం ప్రారంభించి అనంతరం రాష్ట్ర అత్యున్నత స్థాయి పదవిని అలంకరించారు. చిన్నగా ప్రారంభమైన అతడి రాజకీయ జీవితం ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. ఉమ్మడి పాలమూరు నుంచి ముఖ్యమంత్రిగా అయిన రెండో వ్యక్తిగా రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారు. ఆయన రెండు దశాబ్దాల రాజకీయ

# తెలంగాణ భవన్ వద్ద హైటెన్షన్ పోలీసుల అదుపులో హరీశ్ రావు



- గన్‌పార్క్‌కు వెళ్తుండగా తెలంగాణ భవన్ వద్ద హరీశ్‌రావును అడ్డుకున్న పోలీసులు
- బీఆర్ఎస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్తత
- కారు దిగి నడుచుకుంటూ వెళ్లే ప్రయత్నం చేసిన హరీశ్‌రావును అదుపులోకి తీసుకున్న పోలీసులు
- గురుకులాల అవినీతి, రాష్ట్ర అప్పులపై చర్చకు మంత్రులు సవాల్
- చర్చ నుంచి పారిపోవద్దని మంత్రులకు హరీశ్‌రావు ప్రతిసవాల్

గురుకులాల్లో అవినీతి, రాష్ట్ర అప్పుల అంశాలపై చర్చించేందుకు గన్‌పార్క్‌కు బయల్దేరిన - మిగతా 2 లో

## 'తల్లికి వందనం' రెండో విడత తేదీలు ఖరారు

మొదటిపేజీ తరువాయి – తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్–టీచర్ మీటింగ్‌లు (పీటీఎం) నిర్వహించే సమయంలోనే ఈ నిధులను విడుదల చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రేణిగుంట మండలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో లోకేశ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 150 రోజుల వ్యవధిలోనే 16,000 ఉపాధ్యాయ, 6,000 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ ఏడాది మరో 10,000 పోస్టులతో మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జులై 15 నుంచి 'ఇంటింటి ప్రచారం' చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా, ప్రతిపక్ష పార్టీల వైఖరిని ప్రస్తావిస్తూ.. కార్యకర్తలు చెడు లక్షణాలను అలవర్చుకోవద్దని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా లోకేశ్ పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తనిఖీ చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడంతో పాటు, పలువురు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.c

## ఆధారాలు లేని ఆరోపణలు సహించం

మొదటిపేజీ తరువాయి – వ్యాఖ్యలు చేశారు. వాక్ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. ఒకరి హక్కులను మరొకరు హరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును స్వాగతిస్తామని, కానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సహించబోమని స్పష్టం చేశారు. మత విశ్వాసాలను దెబ్బతీయడం రాజ్యాంగం కల్పించిన హక్కు కాదని పవన్ అన్నారు. వ్యక్తిగత దూషణలు, చంపేస్తామని బెదిరించడం, దేవుళ్లు, దేవతలపై ఉద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. నిర్మాణాత్మక విమర్శలను ప్రభుత్వం ఎప్పుడూ స్వాగతిస్తుందని చెప్పారు. సైబర్ వేధింపులు, పరువు ప్రతిష్ఠలను దెబ్బతీసే చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ పేర్కొన్నారు. నేరస్థులకు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డిప్యూటీ సీఎం కార్యాలయంలో ఇందుకోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బాధితులు ఆధారాలతో ఫిర్యాదు చేస్తే వెంటనే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై బీఎన్ఎస్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.c

## సవాల్ చేసి వెనక్కి తగ్గారు

మొదటిపేజీ తరువాయి – అధ్యక్షుడు కేటీఆర్ పునరుద్ఘాటించారు. కానీ సవాల్ చేసిన కాంగ్రెస్ మంత్రులే ఇప్పుడు వెనక్కి తగ్గారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన సీఎం రేవంత్‌రెడ్డి మొదట చర్చకు సవాల్ విసిరారని తెలిపారు. తాము అంగీకరించాక మాట మార్చారని విమర్శించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పి చివరకు గన్‌పార్క్‌కు వెళ్లడం ఎందుకని ప్రశ్నించారు. సవాళ్లు విసిరే ముందు వాటిని నిలబెట్టుకునే ధైర్యం ఉండాలని అన్నారు. గన్‌పార్క్‌కు వెళుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడాన్ని కేటీఆర్ ఖండించారు. ప్రభుత్వానికి ఏ అంశంపైనా బహిరంగ చర్చ చేపట్టే ధైర్యం లేదని ఆరోపించారు. హరీశ్‌రావు సహా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ముందే అన్ని వాస్తవాలు చెప్పాలని భావించినా ప్రభుత్వం అడ్డుకుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులు, గురుకులాల్లో అవినీతిపై చర్చించేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. స్పీకర్ ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం కల్పించాలని కోరారు. మరోవైపు గన్‌పార్క్ వద్ద మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తన సవాల్ కేటీఆర్, హరీశ్‌రావులకు కాదని తెలిపారు. నేరుగా కేసీఆర్‌కేనని స్పష్టం చేశారు. తాను చెప్పిన అప్పుల లెక్కలు తప్పని నిరూపిస్తే మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని ప్రకటించారు.

## తెలంగాణ భవన్ వద్ద హైటెన్షన్ పోలీసుల అదుపులో హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి – బీఆర్ఎస్ నేత హరీశ్‌రావును తెలంగాణ భవన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదని ముందుకు వెళ్లనివ్వలేదు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. చర్చకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. వాహనాన్ని నిలిపివేయడంతో హరీశ్‌రావు కాలినడకన గన్‌పార్క్‌కు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఈ తొక్కిసలాటలో హరీశ్‌రావు కిందపడిపోయారు. అనంతరం పోలీసులు ఆయన్ను, పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. తమ నేతను అడ్డుకోవడంపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. గురుకులాల్లో అవినీతి, రాష్ట్ర అప్పులపై బహిరంగ చర్చకు రావాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్.. బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్‌లకు సవాల్ విసిరారు. గన్‌పార్క్ వద్ద తాము సిద్ధంగా ఉంటామని ప్రకటించారు. దీన్ని స్వీకరించిన హరీశ్‌రావు, తామే అక్కడికి వస్తున్నామని చెప్పారు. చర్చ నుంచి పారిపోవద్దని మంత్రులకు సవాల్ విసురుతూ తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే అనుమతి లేకపోవడంతో పోలీసులు ఆయన్ను గన్‌పార్క్‌కు వెళ్లనీయకుండా అదుపులోకి తీసుకున్నారు.

## 37 ఏళ్ల తర్వాత కొత్త ఎయిర్ ఫోర్స్ వన్

మొదటిపేజీ తరువాయి – ప్రారంభోత్సవానికి ఆయన ఈ కొత్త విమానంలోనే విచ్చేశారు. దాదాపు నాలుగు దశాబ్దాల విరామం అనంతరం అందుబాటులోకి వచ్చిన కొత్త అధ్యక్ష విమానంలో ఇదే తన తొలి ప్రయాణమని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మెడోరాలో నిర్వహించిన కార్యక్రమంలో మద్దతుదారులను ఉద్దేశించి ట్రంప్ ప్రసంగించారు. "37 ఏళ్ల తర్వాత ఎయిర్ ఫోర్స్ వన్ అనే ఒక ప్రత్యేక విమానంలో ఇది తొలి ప్రయాణం. ఇదొక అద్భుతమైన విమానం" అని ఆయన ప్రశంసించారు. తాను ఎంతగానో ఆరాధించే మాజీ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ పట్ల గౌరవ సూచకంగా ఈ పర్యటన సాగింది. వైట్‌హౌస్‌లోని రూజ్‌వెల్ట్ రూమ్‌లో భద్రపరిచిన ఆయన 'కాంగ్రెషనల్ మెడల్ ఆఫ్ హానర్'ను ట్రంప్ స్వయంగా ఈ లైబ్రరీకి అందజేశారు. ఈ సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తొలి సిట్టింగ్ ప్రెసిడెంట్‌గా ట్రంప్ రికార్డు సృష్టించారు. ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చిన ఇంటీరియర్ సెక్రటరీ డగ్ బర్గమ్ దీనిని ఒక "చారిత్రక ఘట్టం"గా అభివర్ణించారు. లైబ్రరీ ప్రారంభమైన తర్వాత, రూజ్‌వెల్ట్ రాసిన ప్రఖ్యాత "మ్యాన్ ఇన్ ది అరీనా" వ్యాసాన్ని ట్రంప్ చదువుతుండగా రూపొందించిన రికార్డింగ్‌ను సందర్శకులు వినవచ్చు. లైబ్రరీ తొలి ఏడాది ప్రదర్శనల కోసం నేషనల్ ఎండోమెంట్ ఫర్ హ్యూమానిటీస్ ద్వారా 7,50,000 డాలర్ల ఫెడరల్ గ్రాంటును కూడా ట్రంప్ ప్రకటించారు. ప్రస్తుత అధ్యక్ష విమానాలు గత మూడు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నాయి. వాణిజ్య విమానాలను అత్యంత సురక్షితమైన అధ్యక్ష విమానాలుగా మార్చడానికి అనేక సంక్లిష్ట నిబంధనలు ఉండటంతో, ఈ ఆధునికీకరణ పనులు చాలా ఏళ్లుగా కొనసాగుతున్నాయి. అమెరికా 250వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## తండ్రి అంత్యక్రియలకు మొజ్తబా ఖమేనీ దూరం.. కారణమిదే!



మొదటిపేజీ తరువాయి – పాల్గొనకపోవచ్చని ఇరాన్ సీనియర్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఈ పరిణామం ఇరాన్‌తో పాటు అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఆయన అంత్యక్రియలను జులై మొదటి వారం నుంచి భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇరాన్ చరిత్రలోనే అతిపెద్ద కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచిపోయే ఈ అంత్యక్రియలకు లక్షలాది మంది ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో, భారత్‌లోని ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి అయతొల్లా హకీం ఇలాహీ కీలక విషయాలను వెల్లడించారు. "మొజ్తబా స్వయంగా ప్రజల వద్దకు రావాలని, వారిని కలవాలని ఆకాంక్షిస్తున్నారు. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో భద్రతా దళాలు అందుకు అనుమతించడం లేదు. ఆయనకు రక్షణ కల్పించడం అత్యంత ప్రమాదకరమని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. ఈ కారణంతోనే ఆయన అంత్యక్రియలకు కూడా హాజరుకాకపోవచ్చు" అని ఇలాహీ తెలిపారు.

## తమిళనాడులో గోవధపై హైకోర్టు నిషేధాన్ని సుప్రీంలో సవాల్ చేసిన విజయ్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి – తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**ప్రభుత్వ వాదనలు ఇవే..**

మే 27న మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పు.. 'తమిళనాడు జంతు సంరక్షణ చట్టం–1958' నిబంధనలకు విరుద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తోంది. ఈ చట్టం ప్రకారం పదేళ్లు దాటిన, వ్యవసాయ పనులకు లేదా సంతానోత్పత్తికి పనికిరావని పశువైద్య అధికారి ధ్రువీకరించిన ఆవులను వధించేందుకు అనుమతి ఉంది. అయితే, హైకోర్టు తీర్పు ఈ చట్టాన్ని పట్టించుకోకుండా, రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ నిషేధం విధించిందని ప్రభుత్వం తన అప్పీల్‌లో పేర్కొంది. వాస్తవానికి, కోయంబత్తూరులో బక్రీద్ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో జంతువధను నిరోధించాలని మాత్రమే కోర్టులో పిటిషన్ దాఖలైందని, కానీ హైకోర్టు తన పరిధిని దాటి రాష్ట్రవ్యాప్త నిషేధానికి ఆదేశాలు జారీ చేసిందని ప్రభుత్వం వివరించింది.

**మత స్వేచ్ఛకు భంగం..**

బక్రీద్ లేదా మరే ఇతర రోజుల్లోనూ ఆవులు, దూడలను వధించకుండా చూడాలని హైకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు కేవలం బక్రీద్ పండుగకే కాకుండా రాష్ట్రంలోని హిందూ దేవాలయాల్లో జరిగే జంతుబలులపై కూడా ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తమవుతోంది. పండుగల సమయంలో పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా లైసెన్స్ ఉన్న స్లాటర్‌హౌస్‌లలో వసతి కల్పించడం అసాధ్యమని, చాలా వాటికి అంత సామర్థ్యం లేదని పలువురు సామాజిక నాయకులు అంటున్నారు. ఎంఎంకే అధ్యక్షుడు ఎం.హెచ్. జవహిరుల్లా ఈ తీర్పును బాధాకరం అని అభివర్ణిస్తూ, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం పౌరులకు హామీ ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడమేనని అన్నారు.

**ప్రతిపక్షాల విమర్శలు**

ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయడంలో టీవీకే ప్రభుత్వం జాప్యం చేసిందని ప్రతిపక్ష డీఎంకే విమర్శించింది. డీఎంకే ప్రతినిధి డాక్టర్ సయ్యద్ హఫీజుల్లా మాట్లాడుతూ.. "పాలిచ్చే ఆవులను ఆర్థిక కారణాల వల్ల ఎవరూ వధించరు. ఈ తీర్పు కేవలం ఆవులకే కాకుండా ఎద్దులు, గేదెల వధను కూడా నిషేధిస్తోంది. ఇది ముస్లింలకే కాదు, ఆలయాల్లో బలులు ఇచ్చే హిందువుల ఆచారాలపైనా ప్రభావం చూపుతుంది" అని అన్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్న జాప్యంపై స్పందించిన టీవీకే వర్గాలు.. "న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపేందుకు కొంత సమయం పట్టింది" అని వివరణ ఇచ్చాయి. ప్రస్తుతం ఉన్న చట్టాలు జంతువధకు సంబంధించి స్పష్టమైన నిబంధనలను నిర్దేశిస్తున్నాయని, హైకోర్టు తీర్పు 'జ్యుడీషియల్ లెజిస్లేషన్' (న్యాయవ్యవస్థ చట్టాలను రూపొందించడం) కిందకు వస్తుందని ప్రభుత్వం సుప్రీంకోర్టులో తన వాదనను వినిపించింది.

## మహారాష్ట్ర రాజకీయంలో పెను సంచలనం

మొదటిపేజీ తరువాయి – రహస్యంగా చర్చలు జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఒకవేళ ఈ విలీనం గనుక సఫలమైతే, మహారాష్ట్ర ప్రతిపక్ష రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. ప్రస్తుతం ఈ విలీన ప్రతిపాదనలపై రాష్ట్రస్థాయిలోనే ప్రాథమిక చర్చలు జరుగుతున్నాయి. ఎన్సీపీ (ఎస్పీ) తమ పార్టీ అంతర్గతంగా నేతలందరి మధ్య ఒక ఏకాభిప్రాయాన్నిసాధించిన తర్వాత, ఈ అంశాన్ని ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్ఠానం వద్దకు తీసుకెళ్లి తుది నిర్ణయం తీసుకోనున్నారు. నిజానికి, 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఈ విలీన ఆలోచన వచ్చినప్పటికీ.. ఎన్నికల ప్రచారం, వ్యూహాల బిజీ వల్ల దీనిని తాత్కాలికంగా పక్కన పెట్టారు. ఇప్పుడు ఎన్నికలు ముగిసిన తర్వాత ఈ ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది.

**కూటమిలో కుదుపు.. 27 ఏళ్ల చరిత్రకు ముగింపు?**

ఈ విలీన వార్తలు 'మహా వికాస్ అఘాడీ' (ఎంవీఏ – కాంగ్రెస్, ఎన్సీపీ శరద్ పవార్, శివసేన ఉద్ధవ్ థాకరే) కూటమిలో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఇటీవల ఉద్ధవ్ థాకరే వర్గంలో జరిగిన తిరుగుబాట్లు, అలాగే కూటమి ఐక్యతపై స్వయంగా ఉద్ధవ్ థాకరే బహిరంగంగానే అనుమానాలు వ్యక్తం చేయడంతో ఎంవీఏ భాగస్వామ్య పక్షాల మధ్య ఇప్పటికే తీవ్రమైన భేదాభిప్రాయాలు నడుస్తున్నాయి. ఈ తరుణంలో కాంగ్రెస్, ఎన్సీపీ విలీన ప్రయత్నాలు కూటమి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. 1999లో సోనియా గాంధీ విదేశీ మూలాల వివాదం నేపథ్యంలో.. శరద్ పవార్ కాంగ్రెస్ నుండి బయటకు వచ్చి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)ని స్థాపించారు. సరిగ్గా 27 ఏళ్ల తర్వాత మళ్లీ అదే కాంగ్రెస్ గూటికి శరద్ పవార్ చేరబోతుండటం గమనార్హం. 2023లో ఆయన సోదరుడి కుమారుడు అజిత్ పవార్ సొంతంగా చీలిక తెచ్చి అధికార పక్షంతో చేతులు కలపడం వల్ల ఎన్సీపీ మరింత బలహీనపడింది. ఇటీవల అజిత్ పవార్ గ్రూపుతో విలీనాన్ని పూర్తిగా తోసిపుచ్చిన శరద్ పవార్.. ఇప్పుడు కాంగ్రెస్‌తో చేతులు కలిపేందుకు సిద్ధమవ్వడం మహారాష్ట్ర పాలిటిక్స్‌లో అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది.

## భారత్-పాక్ మధ్య చర్చలు జరపండి

మొదటిపేజీ తరువాయి – పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌లకు ఉమ్మడిగా ఒక లేఖ రాశారు. దౌత్య మార్గాలను తిరిగి తెరిచి, సంప్రదింపులకు శ్రీకారం చుట్టాలని వారు తమ లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి నేతృత్వం వహిస్తున్న ఢిల్లీకి చెందిన 'సెంటర్ ఫర్ పీస్ అండ్ ప్రోగ్రెస్' అధినేత ఓపీ షా ఈ విషయంపై మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలు ఏమాత్రం ఆశాజనకంగా లేవని, ఈ పరిస్థితి ఉపఖండంలోని సాధారణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య శాంతి, స్థిరత్వం, సాధారణ సంబంధాలు నెలకొంటేనే ప్రజల ఆర్థిక శ్రేయస్సు సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇరు దేశాలను సంఘర్షణ వైపు నడిపించే ఏ చిన్న సంఘటన అయినా ప్రజల జీవనోపాధిని, అభివృద్ధిని దెబ్బతీస్తుందని ఆయన వివరించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రదాడుల (26/11 ముంబై, పుల్వామా, పహల్గామ్) గురించి ప్రశ్నించగా.. చర్చలు, సంప్రదింపులపై తనకు పూర్తి విశ్వాసం ఉందని షా బదులిచ్చారు. ఉగ్రవాదం, భద్రతాపరమైన ఆందోళనలతో సహా అన్ని క్లిష్టమైన సమస్యలను దౌత్యపరమైన చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. చర్చలు నిరంతరాయంగా కొనసాగాలని, ఏ దశలోనూ ఇరు దేశాల మధ్య సంభాషణలు ఆగకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాదంపై భారత్ కఠినంగా వ్యవహరిస్తున్న తీరుపై స్పందిస్తూ.. ఎంతటి కఠినమైన సమస్యలైనా చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని షా పునరుద్ఘాటించారు. భారత్, పాకిస్థాన్‌లలోని లక్షలాది మంది ప్రజలు శాంతినే కోరుకుంటున్నారని, తమ శాంతి పిలుపునకు మద్దతుగా వేలాది మంది సంతకాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. నిరంతర చర్చల వల్ల ఒకరి ఆందోళనలు, పరిమితులు మరొకరు అర్థం చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.


## జెడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి దాకా

మొదటిపేజీ తరువాయి – చరిత్రపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ జడ్పీటీసీ సభ్యుడిగా ఆయన వేసిన తొలి అడుగు.. నేడు ఆయనను రాష్ట్ర అత్యున్నత పీఠంపై కూర్చోబెట్టింది. ప్రజాప్రతినిధిగా ఆయన ప్రస్థానం ప్రారంభమై ఈనెల జూలై 4 నాటికి సరిగ్గా 20 ఏళ్లు పూర్తి కానున్నాయి. ఈ సందర్భంగా తనకు రాజకీయ జీవితం ఇచ్చిన మిడ్జిల్‌లో జూలై 4వ తేదీన రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. మిడ్జిల్ ప్రజల సమక్షంలోనే ప్రజాప్రతినిధిగా తన జీవితం ప్రారంభించిన రోజును గుర్తుచేసుకోనున్నారు. అప్పట్లో తన గెలుపునకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం కానున్నారు. ప్రజాప్రతినిధి నుంచి సీఎం పీఠం దాకా సాగిన తన కెరీర్ పునాదిగా నిలిచిన మిడ్జిల్ ప్రజలకు కృతజ్ఞతలు చెప్పనున్నారు. తన రాజకీయ ప్రయాణంలో తనను ప్రజాప్రతినిధిగా తొలిసారి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవాలనే భావనతోనే.. 'మీ బిడ్డను.. మళ్లీ వస్తున్నా... మీ ఆశీర్వాదం, ఆదరణతోనే రాష్ట్రానికి సేవ చేసే అవకాశం వచ్చింది' అనే భావంతో మిడ్జిల్ ప్రజల ముందుకు వస్తున్నారు. విద్యార్థి దశలో ఏబీవీపీలో పనిచేసిన రేవంత్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లో రేవంత్ రెడ్డి తొలి అడుగు స్వతంత్రంగానే పడింది. ఉమ్మడి రాష్ట్రంలో 2006 పరిషత్ ఎన్నికల్లో మిడ్జిల్ జెడ్పీటీసీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి జూలై 4వ తేదీన విజయం సాధించారు. మరుసటి ఏడాది 2007లో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి శాసనమండలిలో తొలిసారి అడుగుపెట్టారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరిన రేవంత్‌రెడ్డి తన సరికొత్త పంథాతో ఆ పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి 2009, 2014లో పోటీ చేసి ఎమ్మెల్యేగా రెండుసార్లు విజయం సాధించారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ శాసనభలో టీడీపీఎల్పీ.. బీఆర్ఎస్ఎల్పీలో విలీనం కావడం.. తెలుగుదేశం మనుగడ ప్రశ్నార్థకం కావడంతో రేవంత్ రెడ్డి ప్లేటు ఫిరాయించి పార్టీ మారారు. వెంటనే టీడీపీకి గుడ్‌బై చెప్పేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని జనాకర్షక నాయకుడిగా రేవంత్ రెడ్డి గుర్తింపు పొందారు. ప్రజల్లో రేవంత్‌రెడ్డికి వస్తున్న స్పందనను గ్రహించిన అధిష్ఠానం 2018 ఎన్నికలకు ముందు టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది. అయితే 2018 ఎన్నికల్లో అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీ కొడంగల్‌పైన ప్రత్యేక దృష్టి సారించడం, ఇతర పరిణామాల నేపథ్యంలో ఆ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఘోరంగా ఓడిపోయారు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని చెప్పి మాటతప్పారు. అనంతరం2019 లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి స్థానంలో పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఎంపీగా విజయం సాధించారు. 2021 జూలై 7వ తేదీన టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి నియమితులయ్యారు. పార్టీ పగ్గాలు అందుకున్న రేవంత్‌రెడ్డి 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయతీరానికి చేర్చారు. 2023 డిసెంబర్ 7వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ముఖ్యమంత్రి పీఠం వరకూ సాగిన రేవంత్‌రెడ్డి ప్రస్థానంలో మిడ్జిల్ జడ్పీటీసీ అభ్యర్థిగా ఆయన సాధించిన తొలి విజయం ప్రత్యేకమనే చెప్పవచ్చు. ఆ ప్రత్యేకతను మరోమారు గుర్తు చేసుకునేందుకు రేవంత్‌రెడ్డి జూలై 4న మిడ్జిల్‌లో పర్యటించనున్నారు.

**రేపు మిడ్జిల్ పర్యటన**

మిడ్జిల్ పర్యటనకు రానున్న రేవంత్ రెడ్డి మొదట ఊరుకొండ ఆలయాన్ని సందర్శించనున్నారు. తన తొలి రాజకీయ ప్రయాణంలో వెంట నడిచిన అనుచరులు, ఆత్మీయులు, ముఖ్య నాయకులు, ఆనాటి పెద్దలతో కలిసి 'ఆత్మీయ విందు' చేస్తారు. మిడ్జిల్ సమీపంలో ఏర్పాటు చేసిన సభలో రేవంత్? రెడ్డి కీలక ప్రసంగం చేస్తారు. ఈ సందర్భంగా మిడ్జిల్ మండలంపై వరాల జల్లు కురుపించే అవకాశం ఉంది. ఇప్పటికే మిడ్జిల్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసిన విషయం తెలిసిందే.

## పవన్ సారథ్యంలో గ్రామాల రూపురేఖలు మారుస్తాం



మొదటిపేజీ తరువాయి – చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో 125 రోజుల పనిదినాలు కల్పించి, రహదారులు, డ్రైనేజీలు, కాలువలు వంటి శాశ్వత ఆస్తుల కల్పనకు శ్రీకారం చుడతామని ఆయన ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకమైన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్' (వీబీ జీ రామ్ జీ) ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ముక్కవారిపల్లి గ్రామంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. "గతంలో ఉపాధి హామీ పథకం (నరేగా) కూడా రాయలసీమ నుంచే ప్రారంభమైంది. ఇప్పుడు మళ్ళీ వీబీ జీ రామ్ జీ పథకం ఇక్కడి నుంచే దేశవ్యాప్తంగా ప్రారంభం కావడం మనందరికీ గర్వకారణం. కేంద్రం రూ.7,700 కోట్లు, రాష్ట్రం రూ.4,000 కోట్లు కలిపి మొత్తం రూ.11,000 కోట్లకు పైగా నిధులతో గ్రామీణ అభివృద్ధికి బాటలు వేస్తాం. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఏ పనైనా చేపట్టవచ్చు. ముఖ్యంగా పొలాలకు వెళ్లే డొంక రోడ్లను కూడా నిర్మించుకోవచ్చు. జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి పారదర్శకంగా ఈ పథకాన్ని అమలు చేస్తాం" అని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పూర్తిగా విధ్వంసమైందని, జల్ జీవన్ మిషన్ సహా 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను నిర్వీర్యం చేశారని చంద్రబాబు ఆరోపించారు. "విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి, కేవలం రెండేళ్లలోనే మాట నిలబెట్టుకున్నాం. ఇప్పుడు రూ.28 వేల కోట్లతో వివిధ పథకాలు చేపడుతున్నాం. గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతోంది. ఎన్నికలకు ముందు ఒకటి, తర్వాత మరొకటి. ఇప్పుడు 'మావిగన్' అంటూ కొత్త పాట పాడుతున్నారు. ఇది ఎవరికైనా అర్థమైందా? అమరావతిని ఆపడం ఎవరి తరమూ కాదు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "రాయలసీమ దేశంలోనే ఉద్యాన పంటలకు కేంద్రం. త్వరలో రూ.40 వేల కోట్ల ప్రభుత్వ, రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు తెస్తాం. మదనపల్లిలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే సత్యవేడులో హీరో మోటార్స్ ఉండగా, త్వరలో తిరుపతిలో బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ ప్లాంట్ రాబోతోంది. పుట్టపర్తిలో ఆమ్కా ఫైటర్ జెట్ తయారీ యూనిట్, గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టడంతో పాటు రైల్వే జోన్ సాధించాం" అని తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అడిగిన వెంటనే తోతాపురి మామిడి రైతుల సమస్యలు, రహదారులు, పీఎంఏవై గృహాల కోసం నిధులు కేటాయించారని, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "భారత మాతకు వికసిత్ భారత్, తెలుగు తల్లికి స్వర్ణాంధ్ర మా సంకల్పం. బంగారం గనులున్న జొన్నగిరి పేరును చారిత్రక స్వర్ణ గిరిగా మార్చాం. స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన అన్ స్టాపబుల్" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేశ్ పాశ్వాన్, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# నేటినుంచి 'వికసిత్ భారత్--జీ రామ్ జీ పనులకు శ్రీకారం

- గ్రామీణ ఉపాధి,,అభివృద్ధికి కొత్త ఊపు
- రాష్ట్ర వాటా 40% నిధులను వెంటనే విడుదల చేసి చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- పెద్దకడబూరు గ్రామ సమీప పోలంలోని పనులను ప్రారంభించిన టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి
- టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున
- ఎంపీడీవో ప్రభావతి దేవి,
- ఏపీవో చంద్రశేఖర్






**పెద్దకడబూరు జూలై 02,ప్రభ మనం:** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించి, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వికసిత్ భారత్--జీ రామ్ జీ కార్యక్రమానికి నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా పెద్దకడబూరు గ్రామ సమీప పోలంలోని అభివృద్ధి పనులను టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి,ఎంపీడీఓ ప్రభావతి దేవి,ఏపీవో చంద్రశేఖర్,మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈసీ ఖాదర్ బాషా అధికార సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధినరవ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామీణ కూలీలకు ఏడాదికి 125 రోజుల ఉపాధి,రోజుకు రూ.317 కూలి కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలవుతోందన్నారు.పథకానికి కేంద్ర ప్రభుత్వం 60 శాతం,రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూరుస్తున్నాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తన వాటా 40 శాతం నిధులను తక్షణమే కేటాయించి పథకం అమలుకు ఆమోదం తెలిపిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా కూలీలకు నిరంతర ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఊతమని పేర్కొన్నారు.లి చెరువులు,కాలువలు,నీటి సంరక్షణ, వ్యవసాయ అనుబంధ మౌలిక వసతుల అభివృద్ధి,పచ్చదనం పెంపు వంటి పనుల ద్వారా గ్రామాలు స్వావలంబన దిశగా అడుగులు వేస్తాయని,ప్రతి అర్హత కలిగిన కూలీ ఈ అవకాశాన్ని వినియోగించుకుని గ్రామాభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు."కూలీకి పని గ్రామానికి ప్రగతి రైతుకు బలమైన మౌలిక వసతులు" అనే లక్ష్యంతో వికసిత్ భారత్వ వీజీ రామ్ జీ కార్యక్రమం రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గవి గట్టు మల్లికార్జున జిల్లా కార్యదర్శి బి,యోసేపు మండల కార్యదర్శి మెట్రు రామాంజనేయులు,కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బొగ్గుల తిక్కన్న కార్తికేయ, డీలర్లు యం ఆదాము,మీ ఇమ్మానియేల్ జి.ఆశన్న,టిడిపి నాయకులు జె.దేవసహాయం,జె.హనుమంతు ఫీల్డ్ అసిస్టెంట్స్,ఎం రామన్న టి.పురుషోత్తం, విద్యా కమిటీ చైర్మన్ పెద్దహనుమంతు,డీలర్ హనుమంతు,డీలర్ యోహను,గ్రామ టీడీపీ నాయకులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యం

**రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్... లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు... ఏటీఎంల వద్ద గట్టి నిఘా...**

**రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం**








**కర్నూలుప్రతినిధి. జులై 02,ప్రభ మనం:** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నేరాల నియంత్రణకు అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేస్తూ, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే చర్యలు చేపడుతున్నారు.కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్‌డివిజన్ల పరిధిలో పోలీసులు కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు.కర్నూలు నగరంలో కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్, క్యూఆర్టీ పోలీసు బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి.నగరంలోని పలు లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో పాటు ఏటీఎంల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అదేవిధంగా రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## 'వికసిత్ భారత్ -- జీ రామ్‌జీ' పథకం ప్రారంభం



**తుగ్గలి, జూలై 2 ( ప్రభ మనం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల పేదల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'వికసిత్ భారత్ -- జీ రామ్‌జీ' పథకాన్ని మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి లు ప్రారంభించారు అలాగే తుగ్గలి లో ఎంపీడీవో విశ్వమోహన్, ఏపీవో రామకృష్ణ, ఈసీ రాజశేఖర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్తిన వెంకటరాముడు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి అర్హ కుటుంబానికి వాటి ప్రయోజనాలు అందించడమే ఈ పథకం ఉద్దేశమని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, రైతులకు చేయూత, యువతకు ఉపాధి వంటి అంశాల్లో ఈ పథకం దోహదపడుతుందని చెప్పారు. కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేశు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మా భాష,, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, బత్తిన దేవేంద్ర, రాజేంద్ర గౌడ్, రామయ్య, కోటేష్ గౌడు, అక్బర్ బాషా, నారాయణ, తుగ్గలి ఆరువ భీముడు, బెస్త కృష్ణయ్య, ఆకుల చంద్ర, టిడిపి కార్యకర్త జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో నాణ్యత.భవిష్యత్తుకు బలమైన పునాది.

సాధన విద్యా నికేతన్ కరస్పాండెంట్ దండు భాస్కర్




**తుగ్గలి జులై 2( ప్రభ న్యూస్) :** విద్యలో నాణ్యత భవిష్యత్తుకు బలమైన పునాది అని సాధన విద్యానికేతన్ కరస్పాండెంట్ దండు భాస్కర్ మాట్లాడుతూ... విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, ఆంగ్ల భాషలో సంభాషణా నైపుణ్యాలువ్యక్తిత్వ వికాసం పెంపొందించే లక్ష్యంతోకేరళ రాష్ట్రంలోని ఆధునిక విద్యా విధానాన్ని ఇప్పుడు మన తుగ్గలి లో సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అందిస్తోంది. అనుభవజ్ఞులైన కేరళ రాష్ట్ర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆంగ్ల భాష మాట్లాడే నైపుణ్యంకార్యాచరణ ఆధారిత బోధనసరైన ఉచ్చారణ శిక్షణ వంటి ప్రత్యేక విద్యా కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనున్నారు ఈ అరుదైన అవకాశాన్ని మనతుగ్గలి లో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చిన సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ శ్రీ దండు భాస్కర్ యాదవ్ గారికి హృదయపూర్వక అభినందనలు. చెప్పిన కేరళ స్థాయి విద్యఇప్పుడు మన.తుగ్గలిలోనే నాణ్యమైన విద్య బోధనకు చిరునామా సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తుగ్గలి

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి





**మంత్రాలయం , జూలై 2,మనం న్యూస్ ;-** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని మంచాల సొసైటీ చైర్మన్ ఎన్ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో కల్లుదేవకుంట సొసైటీ చైర్మన్ రాగమ్మ ,మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ తో కలిసి రైతులకు యూరియా ఎరువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలు తెచ్చి యాప్ లో బుక్ చేసుకోవాలన్నారు మంత్రాలయం మండలంలో ప్రతి రైతుకు యూరియా అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ లు మాలపల్లి లక్ష్మన్న భీమన్న , మాజీ ఎంపిటిసి బావిగడ్డ రాఘున్న , సొసైటీ ఇన్చార్జ్ సీఓ వెంకటేష్ , సిబ్బంది కిషోర్ , వ్యవసాయ అధికారులు , రైతులు పాల్గొన్నారు.

## వీబీజీరామ్ జీ పథకంలో పనులను ప్రారంభించిన ఎంపిటిసి మేకల వెంకటేష్



**మంత్రాలయం , జూలై , 2,మనం న్యూస్ :-** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వీబీజీరామ్ జీ పథకం లో పనులను మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు మంత్రాలయం ఎంపిటిసి మేకల వెంకటేష్ ,అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 125 రోజులు పని దినాలు కల్పించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి కి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మంచి ప్రభుత్వానికి అండగా నిలబడండి

రైతులకు పట్టదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి





**మంత్రాలయం , జూలై 2,మనం న్యూస్ ;-** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనకు ప్రజలు అండగా నిలబడాలని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని సౌలహళ్ళి గ్రామంలో తహశీల్దార్ రమాదేవి , వీఆర్వో ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రీ సర్వే లో భాగంగా గ్రామానికి కొత్తగా మంజూరైన పట్టదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పట్టాదారు పాసుపుస్తకాల పైన ఆయన బొమ్మ వేసుకోవడం జరిగిందని ,మన పట్టాదారు పాసుపుస్తకం పై ఆయన బొమ్మ ఉండడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టాదారు పుస్తకాలపై ఆయన బొమ్మ ను తొలగించి,రాజ ముద్ర ఉండే పుస్తకాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పించుకున్నారన్నారు. పట్టదారు పాసుపుస్తకాలలో తప్పులు ఉంటే వీఆర్వో , లేదా తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్ళాని , అక్కడ పరిష్కారం కాకపోతే నా దృష్టికి తీసుకువస్తే సమస్య ను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్ , టిడిపి మండల అధ్యక్షుడు ఎస్ ఎం గోపాల్ రెడ్డి , క్లస్టర్ ఇన్చార్జ్ చావిడి వెంకటేష్ మాజీ జడ్పిటిసి లక్ష్మయ్య ,కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్న , సౌలహళ్ళి గ్రామ టీడీపీ నాయకులు ,కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



**మంత్రాలయం , జూలై 2,మనం న్యూస్ ;** మంత్రాలయం మండల పరిధిలోని 52 బసాపురం గ్రామంలో ఆదాని(ఐటిసి ఫ్యాక్టరీ) కంపెనీ వారు కొత్తగా ఏర్పాటు చేసిన ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శుద్ధి నీరు అందించేందుకు ముందుకు వచ్చిన ఆదాని కంపెనీ వారి అభినందనలు తెలిపారు. అంతకు ముందు గ్రామానికి చేరుకున్న ఆయన వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు భీంరెడ్డి , మాజీ సర్పంచ్ రాఘవ రెడ్డి శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో , కోసిగి ఇన్‌చార్జ్ మురళి రెడ్డి గారు, బసాపురం గ్రామం , పార్టీ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు పెద్ద పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి



**మంత్రాలయం , జూలై 2,మనం న్యూస్ :-** ఉపాధి పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. గురువారం సౌలహళ్ళి గ్రామంలో ఏపీవో భక్తవత్సల , ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీ రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికసిత భారత్ ఉపాధి గ్రామీణ( వీబీ- జీ రామ్) పథకానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు . ముందుగా నారికేల్లలు సమర్పించి ,ఉపాధి హామీ పనులను ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ గతంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో ఇప్పుడు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత భారత్ ఉపాది గ్రామీణ హామీ( వీబీ - జీ రామ్ ) పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. మన రాష్ట్రంలో ప్రస్తుతం రోజుకు రూ. 307 చెల్లిస్తుండగా ఇక నుంచి రూ. 312 ఇవ్వడం జరుగుతుందన్నారు. పాత చట్టం లో 100 రోజులుగా ఉన్న పని దినాలు ,ఉంటే కొత్త చట్టంలో 125 రోజులకు పెంచడం జరిగిందన్నారు. ఇప్పుడు జాబ్ కార్డు బదులు ఐడెంటిటీ కార్డు జారీ చేశారన్నారు. ఎవరికైనా ఐడెంటిటీ కార్డు లేకపోతే అప్లేయ్ చేసుకోవాలన్నారు. అనంతరం కాలువ మట్టిని తవ్వారు. కార్యక్రమంలో ఎంపిడిఓ నూర్జహాన్ ,టీడీపీ మండల అధ్యక్షులు ఎస్ఎం గోపాల్ రెడ్డి , క్లస్టర్ ఇన్చార్జ్ చావిడి వెంకటేష్ , కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్న , మాజీ జెడ్పీటీసీ ఆర్ లక్ష్మయ్య , ఫీల్ అసిస్టెంట్లు శ్రీ రాములు , నాయుడు , టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

ఎండీడీవోకు వినతి పత్రం అందజేసిన సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



**పెద్దకడబూరు 02 ప్రభ మనం:** పెద్దకడబూరు మండలంలోని 26 గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం నూతనంగా విబిజి రాంజి ఉపాధి కూలీలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉంది అని వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈ.తిక్కన్న ఎండీడీవో ప్రభావతి దేవికి గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో అమలవుతున్న కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేసే,కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధి హామీ కూలీలు డిమాండ్ చేశారు.వివిజి రామ్ అమలును వెంటనే నిలిపివేయాలి.రెండు పూటల పని విధానాన్ని రద్దు చేయాలి.రోజుకు రెండు సార్లు ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేసే విధానాన్ని రద్దు చేయాలి.ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలి.రోజు వారీ వేతనాన్ని రూ.600కు పెంచాలి.పని ప్రాంతలలో తాగునీటి సౌకర్యం కల్పించాలి.ప్రతి పని ప్రాంతంలో మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలి.ఆధార్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు మంజూరు చేయాలి.పెండింగలో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి.పని ప్రాంతంలో మరణించిన ఉపాధి హామీ కూలీ కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేపియా చెల్లించాలి.ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఉపాధి హామీ కూలీల జీవన భద్రత,ఉపాధి హక్కులను కాపాడాలని వారు కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈ.తిక్కన్న,వ్యవసాయ కార్చిక సంఘం మండల కార్యదర్శి,యు.శ్రీనివాసులు, ఎం.ఏ.బాబు, బడేసాబ్, యు.ఈరన్న,కల్లుకుంట అల్లప్ప తదితరులు పాల్గోన్నారు.

## నేడే తుగ్గలి లో పీజీఆర్ఎస్ కార్యక్రమం

హాజరుకానున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ .సిరి



**తుగ్గలి, జూలై 2 ( ప్రభ మనం న్యూస్):** మండల కేంద్రమైన తుగ్గలి లో శుక్రవారం నియోజకవర్గ స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి హాజరవుతున్నట్లు తహసిల్దార్ ఎస్ రవి తెలిపారు . కావున ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు ఏమైనా ప్రభుత్వపరంగా సమస్యలు ఉంటే ఆ సమస్యను అర్జీ రూపంలో అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు అలాగే అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

## విద్యాభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలి

ఎంఈఓ ప్రవీణ



**తుగ్గలి, జూలై 2 ( ప్రభ మనం న్యూస్ ):** గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు కోసం ఉపాధ్యాయ సంఘాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ-1) ప్రవీణ కోరారు. ఇటీవల ఎంఈఓ-1గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణను గురువారం తుగ్గలి ఎంఈఓ కార్యాలయంలో ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రవీణ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల భవిష్యత్ కోసం విద్యాశాఖతో కలిసి ఉపాధ్యాయ సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ గౌరవ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, జిల్లా అసోసియేట్ జనరల్ సెక్రటరీ లాలుస్వామి, జిల్లా కౌన్సిలర్లు నాగేశ్వరరావు, దస్తగిరి, సుధాకర్, చంద్రమోహన్, చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు సంజీవయ్య, ప్రధాన కార్యదర్శి సూరన్న, ఆర్థిక కార్యదర్శి గోపాల్‌తో పాటు ఎస్టీయూ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపియుపి స్కూల్ నందు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

### పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ హనుమంతు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ

**పెద్దకడబూరు జూలై, 02,ప్రభ మనం:** మండల కేంద్రమైన పెద్దకడబురులోనిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు నరవ రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ హనుమంతు ఎంపీ యూపీ ఈ స్కూల్ హెచ్ఎం వీరేష్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.పుస్తకాల పంపిణీ అనంతరం విద్యాకమిటి చైర్మన్ హనుమంతు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో పాఠశాల లకు నూతన మహర్దశ తో పాటు,ఆధునాతన విద్యాభ్యాసం అందించడం,నాణ్యమైన మధ్యాహ్న భోజనం ఇవ్వడం జరుగుతుంది.కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యాపట్ల శ్రద్ధ,తల్లి తండ్రులు,గురువులు,సమాజం పట్ల బాధ్యతాహితంగా ఉండాలని,మంచి భవిష్యత్తుకు సరైన విద్యే మూలం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డీలర్ పెద్ద హనుమంతు,కేజీ




మల్లికార్జున,లక్ష్మన్న శ్రీరాములు,ఉపాధ్యాయ సిబ్బంది మరియు



తదితరులు పాల్గొన్నారు.

# ఉబర్‌లో అడ్వాన్స్‌డ్ టిప్స్ ఫీచర్.. సెంట్రల్ కన్స్యూమర్ నోటీసు జారీ!




కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు టిప్ వంటి పద్ధతులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లోని ఒక పోస్ట్‌లో .. ఉబర్ తన అడ్వాన్స్‌డ్ టిప్ ఫీచర్‌కు సంబంధించి సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ నోటీసు జారీ చేసింది. ఈ ఫీచర్ కింద, వేగవంతమైన సేవ పేరుతో కస్టమర్ల నుండి టిప్స్ తీసుకుంటున్నారు. దీనిని అన్యాయమైన వ్యాపార పద్ధతిగా వర్గీకరించింది. ఈ ఫీచర్‌పై ఉబర్ నుండి వివరణ కోరింది. అలాగే ఇది అదనపు ఛార్జీల కోసం కస్టమర్లపై ఒత్తిడి తెస్తున్నట్లుగా పేర్కొంది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు టిప్ వంటి పద్ధతులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %ఀ% లోని ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. వేగవంతమైన సర్వీస్ పేరుతో కస్టమర్లను ముందస్తుగా టిప్ ఇవ్వమని బలవంతం చేయడం లేదా ప్రేరేపించడం అనైతికమైనది.. దోపిడీకి దారితీస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రవర్తన స్పష్టంగా అన్యాయమైన వాణిజ్య పద్ధతి. ఈ విషయంపై %జఋూా% దృష్టి సారించింది. ఆ తర్వాత అధికారం ఉబర్‌కు నోటీసు పంపి సమాధానం కోరిందని మంత్రి చెప్పారు. కస్టమర్ సంబంధిత సేవలన్నింటిలోనూ న్యాయంగా, పారదర్శకంగా, జవాబుదారీగా ఉండేలా చూసుకోవాలని ఆయన అన్నారు.

# ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు.. ఈ జాబితాలో భారతదేశం ఉందా?









అతిపెద్ద బంగారు గని నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు: ప్రపంచంలోనే అత్యంత విలువైన లోహాలలో బంగారం ఒకటి. పురాతన కాలం నుండి బంగారాన్ని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ఈ లోహాన్ని కనీసం 5,000 సంవత్సరాల క్రితం పురాతన ఈజిప్టు నుండి ఉపయోగించారు. అక్కడ దీనిని సమాధులు, దేవాలయాలు, ఇతర వస్తువులను అలంకరించడానికి ఉపయోగించారు. ఆధునిక కాలంలో కూడా బంగారాన్ని కరెన్సీ, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన మొదటి ఐదు దేశాల గురించి తెలుసుకుందాం. అతిపెద్ద బంగారు గని నిల్వలు కలిగిన టాప్ 5 దేశాలు: ప్రపంచంలోనే అత్యంత విలువైన లోహాలలో బంగారం ఒకటి. పురాతన కాలం నుండి బంగారాన్ని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. ఈ లోహాన్ని కనీసం 5,000 సంవత్సరాల క్రితం పురాతన ఈజిప్టు నుండి ఉపయోగించారు. అక్కడ దీనిని సమాధులు, దేవాలయాలు, ఇతర వస్తువులను అలంకరించడానికి ఉపయోగించారు. ఆధునిక కాలంలో కూడా బంగారాన్ని కరెన్సీ, ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక బంగారు నిల్వలు కలిగిన మొదటి ఐదు దేశాల గురించి తెలుసుకుందాం.

1 / 6

ఆస్ట్రేలియా జియోలాజికల్ సర్వే డేటా ప్రకారం, ఆస్ట్రేలియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలను కలిగి ఉంది. 10,000 టన్నులు, ఎనర్జీ నివేదించింది. 2019లో, చైనా, భారతదేశం తర్వాత ఆస్ట్రేలియా రెండవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. దాని ఉత్పత్తి స్థాయిని 2018లో 315 టన్నుల నుండి 330 టన్నులకు పెంచింది. న్యూ సౌత్ వేల్స్‌లోని న్యూక్రెస్ట్‌లో ఉన్న కాడియా వ్యాలీ గని ప్రపంచంలోని అతిపెద్ద బంగారు నిక్షేపాలలో ఒకటి. ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్ కంపెనీ అయిన ప్రధాన కార్యాలయం మెల్‌బోర్న్‌లో ఉంది. రెండవ అతిపెద్ద కంపెనీ రియో ??టింటో, ఆస్ట్రేలియాలో అనేక గనులను కలిగి ఉంది. ఆస్ట్రేలియా-జియోలాజికల్ సర్వే డేటా ప్రకారం, ఆస్ట్రేలియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలను కలిగి ఉంది. 10,000 టన్నులు, ఎనర్జీ నివేదించింది. 2019లో, చైనా, భారతదేశం తర్వాత ఆస్ట్రేలియా రెండవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. దాని ఉత్పత్తి స్థాయిని 2018లో 315 టన్నుల నుండి 330 టన్నులకు పెంచింది. న్యూ సౌత్ వేల్స్‌లోని న్యూక్రెస్ట్‌లో ఉన్న కాడియా వ్యాలీ గని ప్రపంచంలోని అతిపెద్ద బంగారు నిక్షేపాలలో ఒకటి. ప్రపంచంలోనే అతిపెద్ద మైనింగ్ కంపెనీ అయిన ప్రధాన కార్యాలయం మెల్‌బోర్న్‌లో ఉంది. రెండవ అతిపెద్ద కంపెనీ రియో ??టింటో, ఆస్ట్రేలియాలో అనేక గనులను కలిగి ఉంది.

2 / 6

రష్యా జాబితా ప్రకారం.. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యా 5,300 టన్నులతో రెండవ స్థానంలో ఉంది. 2019లో రష్యా మూడవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. రష్యాలోని తూర్పు సైబీరియాలోని క్రాస్నోయార్స్క్ ప్రాంతంలో ఉన్న పాలియస్ గోల్డ్ ఒలింపియాడా బంగారు గని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని. రష్యా- %ఖూ+ూ% జాబితా ప్రకారం.. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యా 5,300 టన్నులతో రెండవ స్థానంలో ఉంది. 2019లో రష్యా మూడవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా నిలిచింది. రష్యాలోని తూర్పు సైబీరియాలోని క్రాస్నోయార్స్క్ ప్రాంతంలో ఉన్న పాలియస్ గోల్డ్ ఒలింపియాడా బంగారు గని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని.

3 / 6

దక్షిణాఫ్రికా- 3,200 టన్నుల బంగారు నిల్వలతో దక్షిణాఫ్రికా అతిపెద్ద బంగారు గనుల నిల్వల జాబితాలో మూడవ స్థానంలో ఉంది. 2006 వరకు, దక్షిణాఫ్రికా ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే దేశంగా ఉండేది. 1970లో, దక్షిణాఫ్రికా ఇప్పటివరకు అత్యధికంగా 995 టన్నుల బంగారు ఉత్పత్తిని ఉత్పత్తి చేసింది. దీని ఉత్పత్తి 2018లో 117 టన్నుల నుండి 2019లో 90 టన్నులకు తగ్గింది. దక్షిణాఫ్రికా- 3,200 టన్నుల బంగారు నిల్వలతో దక్షిణాఫ్రికా అతిపెద్ద బంగారు గనుల నిల్వల జాబితాలో మూడవ స్థానంలో ఉంది. 2006 వరకు, దక్షిణాఫ్రికా ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే దేశంగా ఉండేది. 1970లో,



దక్షిణాఫ్రికా ఇప్పటివరకు అత్యధికంగా 995 టన్నుల బంగారు ఉత్పత్తిని ఉత్పత్తి చేసింది. దీని ఉత్పత్తి 2018లో 117 టన్నుల నుండి 2019లో 90 టన్నులకు తగ్గింది.

4 / 6

అమెరికా- యునైటెడ్ స్టేట్స్ 3,000 టన్నుల బంగారు నిల్వలను కలిగి ఉంది.ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. దీని ఉత్పత్తి స్థాయి 2018లో 226 టన్నుల నుండి 2019లో 200 టన్నులకు పడిపోయింది. న్యూమాంట్ నెవాడాలో కార్లిన్ ట్రెండ్ గనిని కలిగి ఉంది. ఉత్పత్తి స్థాయిలు తగ్గినప్పటికీ, అమెరికా నాల్గవ స్థానంలో ఉంది. అమెరికా యునైటెడ్ స్టేట్స్ 3,000 టన్నుల బంగారు నిల్వలను కలిగి ఉంది.ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. దీని ఉత్పత్తి స్థాయి 2018లో 226 టన్నుల నుండి 2019లో 200 టన్నులకు పడిపోయింది. న్యూమాంట్ నెవాడాలో కార్లిన్ ట్రెండ్ గనిని కలిగి ఉంది. ఉత్పత్తి స్థాయిలు తగ్గినప్పటికీ, అమెరికా నాల్గవ స్థానంలో ఉంది.

5 / 6


ఇండోనేషియా- ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో ఇండోనేషియా 2,600 టన్నులతో ఐదవ స్థానంలో ఉంది. ఇండోనేషియా ప్రపంచంలో ఆరవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారు, ఇక్కడ ఉత్పత్తి 2018లో 135 టన్నుల నుండి 2019లో 160 టన్నులకు పెరిగింది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని ఇక్కడ ఉంది. ఇండోనేషియా ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో ఇండోనేషియా 2,600 టన్నులతో ఐదవ స్థానంలో ఉంది. ఇండోనేషియా ప్రపంచంలో ఆరవ అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారు, ఇక్కడ ఉత్పత్తి 2018లో 135 టన్నుల నుండి 2019లో 160 టన్నులకు పెరిగింది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆపరేటింగ్ బంగారు గని ఇక్కడ ఉంది.

# బ్యాంకింగ్ మోసాలకు చెక్.. త్వరలో అన్ని సేవలకు ఒకటే నెంబర్?




ఇటీవల కాలంలో బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా ప్రజలు ఎక్కువగా తమ సొమ్మును బ్యాంకుల్లోనే నిల్వ ఉంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంచి ఉన్న చోటే చెడు ఉందనే చందాన బ్యాంకింగ్ రంగంలో మోసాలు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో మోసాలపై కంప్లైంట్ చేయడానికి ఒక్కో బ్యాంక్ ఒక్కో నెంబర్ పెడుతుంది. ఇది వినియోగదారులకు ఇబ్బందిగా ఉండడంతో అన్ని బ్యాంకులు ఒకే నంబర్ వాడేలా చర్యలు తీసుకోబోతున్నారు. భారతదేశంలో త్వరలో బ్యాంకులు ఇన్‌కమింగ్ కాల్ సామర్థ్యాలతో వ్యక్తిగత జాతీయ కాలింగ్ నంబర్‌లను ఉపయోగించే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ చర్యలు ద్వారా అధికారిక కాల్స్‌ను కస్టమర్‌లు సులభంగా గుర్తించవచ్చు. అలాగే బ్యాంకింగ్ రంగ మోసాలు కూడా తగ్గే అవకాశం ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం బ్యాంకులు "1600%ఞఞ%" సిరీస్‌లోని మల్టీ అవుట్‌బౌండ్-ఓన్లీ నంబర్‌లను ఉపయోగిస్తున్నాయి. అయితే ఇవి ఇన్‌కమింగ్ కాల్స్‌కు మద్దతు ఇవ్వవు. కాబట్టి ప్రస్తుతం బ్యాంకులు ప్రతి బ్యాంకుకు ఒక ప్రత్యేకమైన జాతీయ నంబర్‌ను కేటాయించే వ్యవస్థను ప్రతిపాదించాయి. ముఖ్యంగా 1600%ఞఞ% సిరీస్‌లో ఉండే నంబర్ ద్వారా ఇన్‌కమింగ్, అవుట్ గోయింగ్ సామర్థ్యాలతో వస్తుంది. ప్రతి బ్యాంకుకు ఒక జాతీయ నంబర్, అలాంటి నంబర్లకు ఇన్‌బౌండ్ కాల్‌లను అనుమతించడం వల్ల కస్టమర్ భద్రత, అనుభవం మరింత మెరుగుపడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపాయని, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అయితే రుణ రికవరీ కోసం ఈ నంబర్లనే ఉపయోగించే అవకాశం ఉందని చెబుతున్నారు. కానీ ఈ విధానాన్ని కొన్ని బ్యాంకులు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా బ్యాంకులు తమ రికవరీ ప్రక్రియలను అవుట్‌సోర్స్ చేస్తున్నందున మూడో పార్టీ ఏజెంట్లు కూడా 1600%ఞఞ% సిరీస్‌ను ఉపయోగించాల్సి ఉంటుందా. లేదా? అనే దానిపై అనిశ్చితి ఉంది. ఈ విషయంపై ఆర్‌బీఐ, టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నుంచి స్పష్టత కోరుతున్నట్లు పలువురు నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అదనంగా బ్యాంకులు 1600%ఞఞ% నంబర్‌ల వాడకంపై స్పష్టమైన మార్గదర్శకాలను, సంప్రదించడానికి ముందస్తు అనుమతి ఇచ్చిన క్లయింట్‌లకు మినహాయింపులను అభ్యర్థిస్తున్నాయని పేర్కొంటున్నారు.

# మాస్‌కు మత్తెక్కించే ఎలక్ట్రిక్ బైక్.. ఫీచర్లు, సామర్థ్యం వివరాలివే..!




ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ లో అనేక కొత్త మోడళ్లు సందడి చేస్తున్నాయి. స్టైల్, రేంజ్, పికప్ తదితర వాటిలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. గతంలో ఎలక్ట్రిక్ విభాగంలో స్కూటర్లు మాత్రమే విడుదలయ్యేవి. వాటికి ఆదరణ బాగున్నా.. బైక్ లంటే ఇష్టపడేవారు మాత్రం దూరంగా ఉండేవారు. ఇప్పుడు స్కూటర్లతో పాటు బైక్ ల విభాగంలోనూ ఎలక్ట్రిక్ వాహనాలు విడుదలవుతున్నాయి. ప్రస్తుతం బెంగళూరుకు చెందిన జెనో అనే ఎలక్ట్రిక్ మొబిలిటీ స్టార్టప్ కంపెనీ.. ఎమారా పేరుతో మోటారు సైకిల్ ను విడుదల చేసింది. ఇది దేశంలోనే మొదటి స్పోర్ట్ యుటిలిటీ ఎలక్ట్రిక్ మోటారు సైకిల్ (ఎస్ యూఈఎమ్) అని చెబుతోంది. ఈ నేపథ్యంలో ఆ బైక్ ప్రత్యేకతలు, ఇతర వివరాలను తెలుసుకుందాం. జెనో ఎమారా ఎలక్ట్రిక్ బైక్ ప్రత్యేకతల్లోకి వెళితే.. ఈ బండి సుమారు 250 కిలోల బరువు మోస్తుంది. మిగిలిన ఈవీలతో పోల్చితే రెట్టింపు సామర్థ్యం కలిగి ఉంది. దీనిలోని 4 కేడబ్ల్యూహెచ్ అన్ బోర్డ్ బ్యాటరీని 8 కేడబ్ల్యూహెచ్ వరకూ విస్తరించుకోవచ్చు. సింగిల్ చార్జింగ్ పై సుమారు వంద కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. గంటకు గరిష్టంగా 95 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. మాస్ మార్కెట్ ను లక్ష్యంగా చేసుకుని ఈ బండిని తయారు చేశారు. మల్టీ మోడల్ చార్జింగ్ ఎకో సిస్టమ్ తో జెనో బైక్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. బ్యాటరీ స్వాపింగ్, ఫాస్ట్ చార్జింగ్, హోమ్ చార్జింగ్ లను వినియోగదారులు ఎంపిక చేసుకోవచ్చు. దీని ద్వారా చార్జింగ్ విషయంలో వినియోగదారులకు పూర్తి స్వేచ్ఛ లభిస్తుంది. ఈ ఏడాది చివరి నాటికి దేశంలోని కీలక ప్రాంతాల్లో చార్జింగ్ సదుపాయాలను కల్పించాలని జెనో లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి దేశమంతటా 20 వేలకు వాటిని విస్తరించనుంది. జెనో ఎమారా బైక్ ను ప్రజలందరికీ అందుబాటులో ధరలో తీసుకురానున్నారు. వినియోగదారులు ఆ బైక్ ను బ్యాటరీతో కొనుగోలు చేయవచ్చు. లేదా బ్యాటరీ యూజ్ ఏ సర్వీస్ (బాస్) విధానాన్ని ఎంచుకోవచ్చు. బ్యాటరీతో పాటు బైక్ ను రూ.1,19,000కు కొనుగోలు చేసుకోవచ్చు. ముందుగా ఆర్డర్ చేసుకున్న 5 వేల మందికి రూ.లక్షకే అందజేస్తారు. ఆ తర్వాత ఐదువేల ఆర్డర్లకు రూ.1,04,000కు అందిస్తారు. పదివేల నుంచి 20 వేల వరకూ వచ్చిన ఆర్డర్లకు రూ.1,09,000 చొప్పున తీసుకుంటారు. బాస్ విధానంలో బైక్ ప్రారంభ ధర రూ.64 వేల నుంచి మొదలవుతుంది. సబ్ స్క్రైబర్లు ప్రీ పెయిడ్ ఎనర్జీ ప్లాన్లను తీసుకోవచ్చు. 48 కేడబ్ల్యూహెచ్ కి నెలకు రూ.1500, అలాగే 120 కేడబ్ల్యూహెచ్ కు నెలకు రూ.2500, లేదా కేడబ్ల్యూహెచ్ కి రూ.52 చొప్పున పోస్టు పెయిడ్ ఆప్షన్ తో వెళ్లవచ్చు. బాస్ విధానంలో మొదటి 5 వేల మందికి రూ.64 వేలు, ఆ తర్వాత ఐదువేల మందికి రూ.69 వేలు, అనంతరం మరో పది మందికి రూ.74 వేలకు బండిని అందజేస్తారు. ఎమారా బైక్ కోసం ముందుగా ఆర్డర్ చేసుకోవచ్చు. జెనో వెబ్ సైట్, మొబైల్ యాప్ ద్వారా రూ.935 చెల్లించి బుక్కింగ్ చేసుకునే అవకాశం ఉంది. వీరికి ప్రత్యేక తగ్గింపు ధర, డెలివరీ స్లాట్లు లభిస్తాయి. 2026లో ఈ బైక్ డెలివరీలు జరుగుతాయి.

# పల్లెలో ప్రతికార్మికుడి రోజు ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం జీ.రామ్.జీ పథకం

### సింగల్ విండో చైర్మన్ ఉ క్లస్టర్ కో ఇన్చార్జ్ కందనాతి నరసప్ప...





**పెద్దకడబూరు జూలై 02,ప్రభ మనం:** ప్రభుత్వం అమలు చేసిన ఉపాధి హామీ పథకంను జీ రామ్ జీ పథకం గా పేరు మారుస్తూ ప్రతి ఉపాధి హామీ కార్మికుడికి 100రోజుల 125 రోజులు ఉపాధి కల్పిస్తూ దీనికి చట్టబద్ధత చేస్తూ దీని ద్వారా ప్రతి ఒకరికి ఆర్థికంగా మేలు చేస్తూ, సుస్థిర ఉపాధి అవకాశాలు కల్పించడం,ఇది మన దేశం స్వాతంత్రం 2047 నాటికి 100ఏళ్లు పూర్తి సందర్భంగా దేశాన్ని ఒక అభివృద్ధి చెందిన మరియు ఆర్థిక శక్తిగా నిలుపుతూ,2047 వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తుందని పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్న తుంబలం గ్రామంలో సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప చేతుల మీదుగా గ్రామ అధ్యక్షులు నరసింహులు,టీడీపీ మంత్రాలయం ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి రెడ్డి ఆదేశాల మేరకు వి బి జి రామ్ జి పనులను ఉపాధి కూలీలకు ఆసరాగా ఉండాలని గురువారం పనులను ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా ఈ ఉపాధి పనులకు ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధి కూలీలు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినం చేసుకొని ప్రతిరోజు కేటాయించిన టైం ప్రకారం గా ఉపాధి పనులు చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో హనుమంతు,నాగప్ప,చంద్ర, గోసిలి నాగేష్,కందనాతి ఈరన్న, బూత్ కన్వీనర్ నాగేష్,యూనిటీ ఇన్చార్జ్ హరికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్ ఉపాధి కూలీలు గ్రామ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Office adress....EDITED & PUBLISHED AND OWNED BY.EDITOR : V.LINGAMURTHY. PUBLISHED AT : VSAR PUBLICATION VSAR PUBLICATIONS91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006CONTACT NO :9000367833.RNI,APTEL/26/A 3829,E-MAIL.ID prabhamanam@gmail.com